
# ఆంత్ర బంధం

ఎల్ట్రైన్



**నాలుగు రోజులు పనిమీద పొరుగూరు వెళ్ళి తిరిగి వచ్చిన భర్త రాఘవకి, జానకి చాలా ముభావంగా స్వాగతం పలికింది. కళ్ళల్లో మెరుపు లేదు. పెదవులపై నవ్వు లేదు. మళ్ళీ తల్లి ఏవో మాటలని ఉంటుందని అనుకున్నాడు. వెంటనే ఆరా తీస్తే ప్రయోజనముండదని, రాత్రి అయ్యే వరకూ వేచి ఉండి నెమ్మదిగా అడిగాడు "మళ్ళీ అమ్మకాని ఏమైనా అందా?"**

"ఎదుటివారి మనసెంతగా గాయపడ్తుందన్న ఆలోచనైనా లేకుండా మాట్లాడడం మీ అమ్మగారికి మరీ ఎక్కువైపోయింది. మాతృత్వం పొందని స్త్రీని గొడ్రాలు అని ఎత్తి పొడిచే సమాజానికి - సమాజంలో సగభాగమైన స్త్రీకీ ఓ హృదయమూ, ఓ జీవితమూ అనేవి ఉంటాయన్న యింగితమెందు కుండదో నాకర్థంకాదు. హృదయం గాయపడితే అది జీవితం మీద ఎటువంటి ప్రభావాన్ని చూపెడుతుందో వాళ్ళు గ్రహించరు. అరడజను ముంది సంతానాన్ని కన్న మీ అమ్మగారికి నిత్య చాకిరీ తప్ప, జీవితంలో లభించిందేమిటో నాకర్థం కావటంలేదు!" జానకి మాటల్లో ఉక్రోషం వ్యక్తమైంది.

"కొంపదీసి ఈ మాటలు మా అమ్మతో అనలేదు కదా?" రాఘవ కాస్త ఆందోళనగా అడిగాడు.

"అనడానికి ధైర్యం లేక కాదు కానీ, సంస్కారమనేది అడ్డొచ్చి ఎప్పటికప్పుడు నా హృదయాలకి తగిలే గాయాల్నీ, కలిగే ఉద్రేకాల్నీ మౌనంగా భరిస్తూనే ఉన్నాను" అంది జానకి నిర్లిప్తంగా.

"నాకు మరో వివాహం చేసే ఉద్దేశంతో విడాకుల ప్రసక్తి కాని తీసుకు వచ్చిందా? అమ్మ సూటిపోటి మాటలు భరించలేక ఒకవేళ నువ్వే ఆ నిర్ణయానికి కనక వస్తే చెప్పు, వెంటనే నీ జీవితం నుంచి తప్పుకుంటాను" రాఘవ కాస్త చిలిపితనం మేళవించి అన్నాడు.

"మనిద్దరికీ సంతాన భాగ్యం కలగక పోయినా సంసార సుఖం పుష్కలంగా లభిస్తోంది. ఆ సుఖాన్నిచ్చే భర్తని వదులు కొనేటంత మూర్ఖురాలిని కాను. సంతానా నికి కొదవలేకపోయినా సంసార సుఖం లభించని స్త్రీలు ఆలోచించవలసిన విషయాలు - విడాకులు లేక వివాహేతర సంబంధాలు" జానకి చాలా సూటిగా సమా ధానమిచ్చింది.

రాఘవ ఒక్క క్షణం బిత్తర పోయాడు. అయినా ఆమె మాటల్లో తనకో ప్రశంసా పత్రముందని గ్రహించాడు. "అమ్మయ్య, బ్రతికించావు" అన్నాడు హాయిగా నవ్వుతూ.

"కానీ ఉన్న దౌర్భాగ్య

మేమిటంటే స్త్రీకి మాతృత్వాన్ని ప్రసాదించిన వాడే పురుషుడిగా గుర్తింపబడుతున్నాడు. మరో దారుణమేమిటంటే దంపతులకి సంతానం కలగకపోతే ముందుగా అత్తమామలు శంకించేదీ, వేలెత్తి చూపించేదీ కోడలినే. కొడుకుల మీద ఈగ వాలనివ్వరు." అంది జానకి రోషంగా.

"పునరోత్పత్తిపై సంపూర్ణమైన అవగాహన లేని మన తల్లిదండ్రులు భగవద్దత్తమంటూ ప్రకృతి అడ్డుకొనే వరకూ వాళ్ళు కనగలిగినంత సంతానాన్ని కన్నారు. వచ్చిన, నచ్చిన రీతుల్లో వారి శక్త్యానుసారమూ కన్న సంతానాన్ని పెంచి పెద్ద చేశారు. పిల్లలుండడం అనే విషయంలో వారు వారి తరం ఆలోచనలకు బంధితులైన కారణంగా సంతు కలగని దంపతులపై సాధారణంగా, నువ్వన్నట్టు కోడలిపై ప్రత్యేకంగా అస్త్రాలు సంధించక మానరు. అందుకని వారన్న మాటలకు తీవ్రంగా స్పందించి బుర్ర పాడుచేసుకోకు. ఇక ప్రస్తుతానికి వస్తే పిల్లలుండడం తప్పనిసరా?' అని ఆలోచించుకోవలసింది మనం కానీ, వాళ్ళు కాదు. పురుషుడు తండ్రి కావాలని ఆశించడంలోనూ, స్త్రీ మాతృత్వాన్ని కోరుకోవడంలోనూ గల అంతరాలూ, స్థాయి భేదాలు నా ఊహకందనివిగాని, ముందు నీ అభిప్రాయమేమిటో చెప్పు. నీకు తల్లి కావాలని ఉందా లేక తల్లిగా మారాలని ఉందా?" ఈ సమస్యకేదో పరిష్కారం చూపించకపోతే జానకి మనఃస్థిమితాన్ని కోల్పోక తప్పదని ఊహించ గలిగిన రాఘవ మాటలు నాన్చకుండా స్పష్టంగా అన్నాడు.

"అంటే మీరు చెప్పిన ఆ రెండు మార్గాల్లోనూ తేడా ఉందా?" జానకి కాస్త విస్తుపోతూ అడిగింది.

"మొదటిది కావాలంటే ఏ సంతాన సాఫల్య కేంద్రానికో పరుగెడదాం. రెండోది జరగాలంటే ఎవరినైనా దత్త తీసుకోవడం క్షణంలో పని. నిర్ణయం నీది" అన్నాడు రాఘవ జానకి కళ్ళలోకి చూస్తూ.

జానకి అతని చూపుల్నించి తప్పించుకోవడానికి రెప్పలు మూసుకొని ఆలోచనలో పడింది. కని పెంచే ప్రేమలోనూ, ఆదరించి పెంచే ప్రేమలోనూ అంతరాలుంటాయా? అసలు మాతృత్వమనే శృంఖలాల్ని స్త్రీకి ప్రథమంగా ప్రకృతీ, అటుపైన సమాజమూ ఎందుకు ప్రసాదించినట్టు? సవతి సంతానం మీద చిన్న చూపలు చూపించిన స్త్రీల ప్రవర్తన గురించి అలనాటి ధ్రువోపాఖ్యానంలోనూ చదివింది, ఈనాటి పుస్తకాల్లోనూ చదివింది, చలనచిత్రాల్లోనూ చూసింది, తనకు తెలిసిన కొన్ని కుటుంబాల్లోనూ చూసింది. ప్రస్తుత సమస్య సవతి సంతానం కాకపోయినా, తను జన్మనివ్వని సంతానంపై స్త్రీ మమకారం ఎలా ఉంటుంది? వాస్తవంగానా? కృతకంగానా?


దత్తత తీసుకున్న శిశువులు పెరిగి పెద్దవారయి ఆ సత్యాన్ని తెలుసుకున్న తర్వాత వారికి పెంపుడు తల్లి దండ్రులపై ఎటువంటి అభిపాయం ఏర్పడుతుంది? వాళ్ళ ప్రవర్తనలో మార్పు వస్తుందా? జన్మనిచ్చిన తల్లిదండ్రుల కోసం అన్వేషణ మొదలయ్యే అవకాశమూ ఉంటుంది, నిరంతర కృతజ్ఞతా భావంతో ఆత్మన్యూనతతో పెరిగే అవకాశమూ ఉంటుంది. జ్ఞానమొచ్చిన పిల్లల్ని దత్తు తీసుకుంటే, అవతలి వాళ్ళు ఏ అవసరం కోసం దత్తతనిచ్చినా, దత్తతకొచ్చిన పిల్లలు కన్న వారిని విస్మరించి తమ ప్రేమానురాగాలకి బంధితులై ఉంటారని ఎక్కడుంది? అన్నీ ప్రశ్నలే.

ఒక వేళ దత్తత తీసుకుంటే అనాథశరణాలయం నుంచా? లేక జ్ఞాతి, బంధువర్గం లోంచా? ఈ రెండో అంశం ఆలోచనకి రాగానే జానకి ఆందోళనకి గురైంది. ఆమె ముఖకవళికల్ని గమనిస్తున్న రాఘవ లాలనగా అడిగాడు "ఏదో భయం నీలో చోటు చేసుకుందనుకుంటాను?"

"దత్తత గురించి ఆలోచిస్తున్నాను కానీ..?" జానకి అర్థాంతరంగా ఆపివేసింది.

రాఘవ సాలోచనగా అన్నాడు "నీ భయం అర్థమవుతూనే ఉంది. మా తమ్ముడికిద్దరు పిల్లలు. మరదలు మళ్ళీ గర్భంతో ఉంది. మా చెల్లాయికి కూతురు, ఇద్దరు కొడుకులు. రెండో వాడికి ఇంకా ఆరోనెల నిండలేదు. అందరికంటే పెద్దక్కయ్య అప్పుడే యిద్దరు మనవలకి అమ్మమ్మయిపోయింది. ఇంకా..."

"మరి నా చెల్లెలు ఆర్థిక పరిస్థితి బావుండలేదు. చదివిన చదువుల్ని అటక ఎక్కించేసి, చేస్తున్న ఉద్యోగానికి తిలోదకాలిచ్చి, చేయలేని వ్యవసాయంతోనూ, కలిసిరాని వ్యాపారంతోనూ కుస్తీలు పట్టి, ఉన్నదంతా ఊడ్చుకుపోగా గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నాడు దాని


గ్యాస్ ట్రబుల్
మలబద్ధకము
అజీర్ణము తో
బాధ పడుతున్నారా?
క్యాప్‌జైమ్
చూర్ణమ్ ను వాడండి


తయారుచేయువారు :
చంద్రిక ఆయుర్వేదిక్ ఫార్మసీ
విజయవాడ-9
మార్కెట్ చేయువారు :
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.,
పార్కు రోడ్, విజయవాడ-1
ఫోన్ : 2424133

# పుస్తకాలు


## విజ్ఞాన సర్వస్వ వైద్య నిఘంటువు

రచన : జమ్మి కోనేటిరావు

పుటలు : 454

వెల : రూ. 180/-

ప్రతులకు : నవరత్న బుక్‌హౌస్, 28-22-20, రహిమాన్ స్ట్రీట్, అరండల్ పేట, విజయవాడ 520 002.




ఏ భాషలోనైనా విజ్ఞాన సమాచారం వ్యాప్తి చెందాలంటే సముచిత గ్రంథాల అవశ్యకత ఎంతైనా ఉంటుంది. కేవలం సమాచారమే కాకుండా దానికి సంబంధించిన పదాలు టర్మినాలజీ అర్థాలు, భావాలు అందరికీ అందు బాటులో ఉండాలి. దీనికి డిక్షనరీలు, పదకోశాలు ఉపయోగపడతాయి. శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన విజ్ఞాన సర్వస్వాలు క్రమంగా అందుబాటులోకి వస్తున్నాయి.

ఏమైనా తెలుగులో సమగ్రమైన వైద్య విజ్ఞాన పదకోశాలు కానీ, నిఘంటువులు కానీ అందుబాటులో లేవనే చెప్పాలి. ఈ రంగంలో కృషి చేసి జమ్మి కోనేటిరావు ఒక వైద్య విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించడం ముదావహం.

ఈనాడు వైద్య విజ్ఞాన సమాచారం అందరికీ ఏదో విధంగా అందుబాటులోకి వస్తోంది. వ్యాధుల పేర్లు, వాటి కారకాలు, నివారణలు అందరికీ పరిచయమైపోతున్నాయి. అయినా అనేక విషయాలు సమగ్రంగా తెలుసుకోవాలంటే ఏ డాక్టరునో సంప్రదించాలి. అది అంత సులభసాధ్యం కాదు. అటువంటి సందర్భాలలో ఈ వైద్య విజ్ఞాన సర్వస్వము వంటిది అవసరానికి అందుబాటులో ఉంటుంది.

ప్రతి అంశానికీ వీలయినంతగా వివరాలు ఇవ్వడం చాలా సదుపాయంగా ఉంది. పైగా ప్రతి పదానికీ తెలుగుతో బాటు ఇంగ్లీషులో కూడా వివరణ ఇవ్వడం విషయాన్ని అవగాహన చేసుకోడానికి చాలా అవకాశం కల్పిస్తుంది. అయితే ఎందువల్లో కొన్నిటికి ఆంగ్లభాషలో అర్థాలు వివరించలేదు. వచ్చే ఎడిషన్‌లో ఈ లోపాన్ని తగినంత సరిచేసు కోడం అవసరం.

ఇంకో ముఖ్య విషయం. చాలా సందర్భాలలో క్రాస్ రిఫరెన్సు ఇవ్వడం జరిగింది. దీనివల్ల మరింత విశదంగా అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు. పైగా కుతూహలం ఉన్నవారికి ప్రతి ఆంగ్ల పదం లాటిన్, గ్రీకు తదితర భాషల నుండి ఎలా రూపాంతరం చెందిందో వివరించే సమగ్ర సంకలనం కూడా ఉంది. హిప్పోక్రేట్స్ అనే 5,4 శతాబ్దాలు క్రీస్తుకు పూర్వం చెందిన గ్రీకు వైద్యుడు ఒక వైద్య ప్రమాణం అమలులోకి తెచ్చాడు.

అది ఈనాటికీ అనుసరించడమవుతోంది. తెలుగులో దానిని తేటతెల్లంగా అనువాదం చేసి పాఠకుల ముందుంచడం అభినందించాల్సిన విషయం.

పదహారణాల ఆంధ్రుడు. యల్లాప్రగడ వారిని స్మరించుకొని మన తెలుగువారు ఆయనకు ఎంత రుణపడి ఉన్నారో మరొక్కసారి మనందరికీ గుర్తు చేశారు.

ఏమయినా ప్రతి డాక్టరూ, వైద్య వృత్తిలోనున్న ఇతరులూ దీనిని తమ అందుబాటులోకి తెచ్చుకోవాలి. అంతేకాదు, ప్రతి ఇంటిలోనూ ఉండవలసిన గ్రంథం ఇది.

**- జమ్మి కోనేటిరావు**

భర్త. దానికిప్పుడు ముగ్గురు పిల్లలు. ఆఖరిదాని వయసిప్పుడు మూడు నెలలు. మరి..?" జానకి భర్త కళ్ళలోకి చూస్తూ అంది.

"అర్థమైంది జానకీ! దత్తత అన్న ప్రసక్తి వస్తే 'ఎవరూ?' అన్న ప్రశ్న తలెత్తుతుంది. మన ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా అనేకమైన అపార్థాలూ, కుటుంబ కలహాలూ చెలరేగే అవకాశం చాలా ఉంది. పోనీకదా అని ఏ అనాథశిశువు వైపో మొగ్గు చూపితే అందరూ ఏకమై దండెత్తుతారు. కాస్త ఓర్పుతో, నేర్పుతో ప్రస్తుతానికి మా అమ్మతో సర్దుకుపో" అన్నాడు రాఘవ.

"మీ అమ్మగారు మీ మీదా, నా మీదా అధికారం చెలాయించడంలోనూ, ఆవిడ మనసును నొప్పించే తిరుగు సమాధానం ఇవ్వకుండా నా గొంతు నొక్కడానికి మీరు చేస్తున్న ప్రయత్నంలోనూ మాతృత్వమనే అంశమే ప్రధానంగా గోచరిస్తోంది. సంపాదించిన ఆస్తుల్నివ్వడం కోసం, లేదా వంశ గౌరవం కాపాడడం కోసం చేసిన రుణాల్ని తీర్చడం కోసం, చివరిగా తల కింద కొరివి పెట్టడానికీ మన రక్తం పంచుకొని పుట్టే సంతానమే ఉండాలన్న ఓ స్వార్థం కూడా దంపతుల్నీ, సమాజాన్నీ కూడా నిర్దేశిస్తుందనుకొంటాను. మాతృత్వం పొందనిదే స్త్రీ జీవితం పరిపూర్ణం కాదన్న ప్రచారం కూడా ఈ అంశంలోంచే ఉద్భవించిందనుకుంటాను" జానకి తన ఆలోచనలను రాఘవ ముందు మాటల రూపంలో ఉంచింది.

ఇంత నిస్సంకోచంగా, తర్కబద్ధంగా మాట్లాడగలిగే జానకి తన తల్లికి ఎదురు చెప్పక, సంస్కారమంటూ మౌనంగా ఉండిపోవడం రాఘవకి అర్థంకాని విషయమే అయింది. "సమాజం అంటూ ఆ నెపాన్ని నెట్టివేయడానికి ప్రయత్నించకు. ఆ సమాజం కూడా మనలాంటి దంపతుల సమూహమే. అందుకని సమాజం అలా అనుకోవడంలో అసహజమేమీ లేదుగా?" రాఘవ నవ్వుతూ ప్రశ్నించాడు.

"లేదనే అనుకుంటాను" జానకి నెమ్మదిగా అంది.

"అయితే సిద్ధంగా ఉండు. రేపు ఆఫీసుకి సెలవు. సంతాన సాఫల్య కేంద్రాన్ని దర్శించుకుందాం" అన్నాడు రాఘవ. జానకి సమాధా

నాన్ని ఆమె అభిప్రాయంగా, అంగీకారంగా తీసుకుంటూ.

"అలాగే" అన్నట్టుగా జానకి మౌనంగా తల ఊపింది.

❋ ❋ ❋

రాఘవ దంపతులు సంతాన సాఫల్య కేంద్రాన్ని పలుమార్లు దర్శించారు. ఎన్నో పరీక్షలు చేయించుకున్నారు. ఎన్నో ప్రయత్నాలు జరిగిన తర్వాత, ఎంతో ధనం ఖర్చయిన తర్వాత ఓ శుభముహూర్తాన జానకి భళ్ళున వాంతి చేసుకుంది. అటుపై రాఘవ తల్లి జానకిని నడుం వంచనివ్వలేదు, కాలు కింద పెట్టనివ్వలేదు.

అత్తగారి ప్రవర్తన జానకికి ఓ పట్టాన అర్థం కాలేదు. ఆవిడకి యితర సంతానం ద్వారా మనవలకీ, మనవరాళ్ళకీ కొదవలేదు. భర్త వంశం కొనసాగదన్న భయం లేదు. అయినా ఈ కొడుకూ తండ్రి కావాలని తపన పడింది. తను గర్భం దాల్చడంతో ఆవిడ కళ్ళల్లో కనబడిన ఆనందం అనిర్వచనీయం.

గర్భం దాల్చిన ధైర్యంతో, ఆవిడ చూపిస్తున్న గారాబంతో చొరవ తీసుకొని ఓ రోజు అత్తగారితో ఈ విషయమై ప్రస్తావించింది జానకి.

"స్త్రీ పురుషుల వైవాహిక జీవితానికి సంతానమనేది ఓ రక్షణ. రాఘవ నాకు కొడుకే కావచ్చు. నీకు మొగుడే కావచ్చు. కానీ వాడు పురుషుడు. పురుషుడు బలాదూరుగా తిరగకుండా ఉండాలంటే వివాహమెంత అవసరమో, తద్వారా సంతానమూ అవసరమే. మనం కని పెంచిన సంతానం మనల్ని వృద్ధాప్యంలో ఆదుకుంటుంది" ఆవిడ వెలిబుచ్చిన ఈ దృక్పథమూ సబువుగానే ఉందనిపించింది జానకికి.

ఏడో నెల రాగానే రాఘవ తల్లి, జానకిని నిలువెల్లా ముస్తాబుతో నింపి ఘనంగా సీమంతం జరిపించింది. ఆ రోజు రాత్రి జానకి రాఘవతో అంది. "బుజ్జిగాడో, బుజ్జి పాపో తెలియదు కానీ కడుపులో తన్నులు తగులుతున్నాయి"

"బాధగా ఉన్నాయా?" రాఘవ ఆతృతగా అడిగాడు.

"లేదు, తియ్యగా ఉన్నాయి" అంది జానకి మత్తుగా. జానకి మాటల్లోని మాతృత్వపు మమకారాన్ని గుర్తించిన రాఘవ తృప్తిగా నవ్వాడు.

❋ ❋ ❋

దట్టంగా ఆవరించిన పొగమంచు వెనుక అస్తమిస్తోన్న సూర్యుడు తెరచాటు దీపంలా ఉన్నాడు. మెలికలు తిరిగిన ఏటిలో తడారిన యిసుక ఆ పొగమంచుతో దాహం తీర్చుకునే ప్రయత్నం చేస్తోంది. చెట్ల నుంచి రాలిన ఎండుటాకులు పచ్చదనాన్ని తిరిగి పొందాలనే తాపత్రయంతో గలగలలు మాని మంచులో తడుస్తున్నాయి. నిద్రగన్నేరు చెట్టు కింద సిమెంట్ బెంచీ మీద కూర్చున్న రాఘవ పక్కనే ఉన్న జానకితో అన్నాడు "లే జానకీ! ఆలశ్యమైతే మన గురించి కంగారు పడతారు."

భారమైన హృదయంతో జానకి లేచింది. జానకి మనసు చదవగల రాఘవ ఆమె భుజం మీద చేయి వేసి దగ్గరగా తీసుకొని అన్నాడు, "సంతానం లేని పక్షంలో శక్త్యానుసారమూ చేసే పుత్రకామేష్టి యాగాలూ, అశ్వత్థ వృక్ష ప్రదక్షిణలూ, ముక్కోటి దేవతలకు మొక్కుబడులూ, బాబాల ఆశీర్వచనాలూ వగైరా వగైరాలన్నీ ఫలితాన్నివ్వకపోతే ఆఖరి మార్గంగా, దత్తత అనే సామాజిక ప్రక్రియ అనాదిగా కాలంతో బాటు నడుస్తూ వచ్చింది. పేగు పంచుకొని పుట్టినవాళ్ళే మనని ఉద్ధరిస్తారని, ఉద్ధరించాలని భావించడం కూడా అనాదిగా వస్తున్నదే.


"ఈ భావనకు నీరు పోసి పెంచడానికి వైద్య విజ్ఞానం ముందడుగు వెయ్యడంతో, సంతాన సాఫల్య కేంద్రాలు దేశంలో అనేకం వెలిశాయి. అయితే సమాజపు రూపురేఖలు మారడంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలు ఎంతటి ముఖ్యమైన పాత్రని వహిస్తున్నాయో, మారుతున్న మానవ సంబంధాలు అంతకంటే ప్రముఖ పాత్రని వహిస్తున్నాయి. తరాల మధ్య బాంధవ్యాల నిర్వచనాలు మారడంతో, జీవితాన్ని యితర కోణాలలోంచి చూడ్డం మనం అలవాటు చేసుకోవాలి.

"బ్రతుకుతెరువు కోసం, సుఖజీవనం కోసం పుస్తెకట్టిన భార్యని వెంటబెట్టుకొని సుదూర తీరాలకు గంపెడంత ఆశతో పరుగులు తీశాడు. జన్మనిచ్చిన అధికారంతో వారి జీవన గమ్యాలకీ, ఎన్నుకున్న మార్గాలకీ అక్రమమైతే తప్ప మనం అడ్డు తగల కూడదు. పేగు పంచుకొని పుట్టిన వారసుడికే పేగుబంధం తెంచుకొని పోయే అధికారమూ ఉంటుంది. ఇందాక చెప్పినట్టుగా మారుతున్న సమాజంలో మాతృ ప్రేమకీ, మాతృభక్తికీ కూడా నిర్వచనాలు మార్చుకోక తప్పదు."

దూరంగా ఆశ్రమంలోని దీపం మంచు పొరల్లోంచి కాంతిని విహీనంగా, లీలగా కనిపిస్తోంది. మంచుతెరల్ని చీల్చుకుంటూ ఇద్దరూ అటువైపు అడుగులు వేయసాగారు. ఆశ్రమం దగ్గరౌతున్నకొద్దీ దీప కాంతి పెరగ సాగింది.

❋

## సద్గురువు లక్షణాలు ఏమిటి?



గురువు లక్షణాలను వివరంగా చెప్పారు శ్రీశంకరాచార్యులవారు. సద్గురువు వేదసారము తెలిసినవాడై ఉండాలి. కేవలం తెలియటం కాకుండా ఆచరించే వాడై ఉండాలి. పాపరహితమైన జీవితం గడిపిన వాడయి ఉండాలి. నిష్కళంకుడు, కామాదివికారములు లేనివాడు... ఎల్లప్పుడూ పరమాత్మ ధ్యానం చేసేవాడు అయి ఉండాలి. అటువంటి వారి శరీరంలో ముఖంలో ఒక తేజస్సు ఉంటుంది. ఆ వెలుగుకి కాంతి ఉంటుంది గానీ... వేడి ఉండదు. శాంతమూర్తి అయి కోపరహితుడయి ఉండాలి. ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా తన పరిసరాల్లో ఉన్నవారి శ్రేయస్సును కోరేవాడయి ఉండాలి. దయ కరుణ కల్గి తనకు తెల్సిన విషయాలను ఇతరులకి నేర్పాలి అనే సత్ సంకల్పం కల్గిన వాడయి ఉండాలి. అటువంటి మహనీయులు లభ్యం కావటం కష్టమే. అటువంటి సకల సద్గుణ సంపన్నుడయిన మహనీయుడు గురువుగా తారసపడితే అది శిష్యుని అదృష్టంగా భావించవచ్చు. వినయము, భక్తి, విశ్వాసము, శుశ్రూషలతో గురువును ప్రసన్నం చేసుకుని ఆయన వద్ద నుంచి విద్యను నేర్చుకోటం శిష్యుని బాధ్యత. ఈ చీకటినుంచి నన్ను వెలుగులోకి, అసత్యం నుంచీ సత్యానికీ, మరణం నుంచీ అమృతత్వానికీ తీసుకెళ్ళమని ప్రార్థించాలి.

– రాధామనోహరన్